COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం: తేది. 19.09.2022

## 10శాతం గిరిజన రిజర్వేషన్ బిల్లు పెట్టి కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

తెలంగాణలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు మరియు గిరిజన బంధు పథకాన్ని త్వరలో అమలుచేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించడాన్ని సిపిఐ(ఎం) హర్షం వ్యక్తం చేస్తున్నది. గత ఎనిమిది సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలు, గిరిజన సంఘాల పోరాట ఫలితంగానే ఇది సాధ్యపడింది. రిజర్వేషన్స్‌తో పాటుగా పోడుభూముల సమస్యను కూడా తక్షణమే పరిష్కరించి సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రకటనకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే జీవో విడుదల చేసి అన్ని ఉద్యోగ నియామకాల్లో దీనిని వర్తింపజేయాలి. అవసరమైతే సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేయాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ బిల్లు ఆమోదించకుండా సుదీర్ఘకాలంగా పెండింగులో పెట్టి గిరిజనుల పట్ల ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్లు ప్రకటించిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తక్షణమే గిరిజన రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి